



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 5 జూన్ 2025 పేజీలు 9


## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జూన్,8వ తేదిన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాద మందుకు విచ్చేసే,వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తోకల్సి ఆయన చేప ప్రసాద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే,ఈసారికూడ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలని, ఇక్కడికి ఉమ్మడి రాష్ట్రంనుంచేగాక దేశంలోని పలు రాష్ట్రాల నుంచికూడ అస్తమా వ్యాధిగ్రస్తులు,వారి కుటుంబీకులు భారీగా తరలి వస్తున్నందున, వారికి ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈసారి చేప ప్రసాదం పంపిణీకోసం 1.5లక్షల చేప పిల్లలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన చెప్పారు. ప్రసాద పంపిణీలో ప్రత్యేకంగా బ్యారికేట్ల,క్యూ లైన్లలో ఇబ్బందులు,భద్రత ఏర్పాట్లపై స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. చేప ప్రసాదంకు వచ్చేవారికి తాగునీరు,భోజన వసతి కల్పిస్తున్న స్వచ్ఛంధ సంస్థలకు కావల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈనెల 6వ తేదినుంచే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే అవకాశం ఉన్నందును,అందుకు తగ్గ ఏర్పాట్లు శరవేగంగా చేపట్టాలన్నారు.

# ఫీజులుం...!

- ఇష్టారాజ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల ఫీజులు
- అదనంగా పుస్తకాలు, యూనిఫాం, రవాణా చార్జీలు
- సీబీఎస్ఈ సెలబస్ అంటూ కొన్ని పాఠశాలలు ఎర.!
- విద్యాశాఖ అధికారులు ప్రైవేటుతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు
- ఫీజులు భరించలేక అప్పులపాలవుతున్న తల్లిదండ్రులు

**అడ్మిషన్ ఫీజు.., స్కూల్ ఫీజు.., బస్సుకు ప్రత్యేకం, పుస్తకాలు, యూనిఫాం, షూ.. ఇలా ప్రతి ఒక్కటీ ఫీజుల రూపంలో దండుకుంటున్నాయి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు. డొనేషన్స్, కల్చరల్ యాక్టవిటీస్ అంటూ సపరేటుగా కట్టించుకుంటున్నారు. ఒక్కసారి ఆ విద్యా సంస్థలు చేస్తున్న హడావిడి, అన్ని వసతులు కల్పించి పాఠాలు చెబుతున్నామనే మాయమాటలు నమ్మి స్కూల్ లో పిల్లలను చేర్చిన తల్లిదండ్రులకు ఆ తర్వాత చుక్కలు చూపెడుతున్నారు. ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో పిల్లల చదువులు పెద్దలకు భారంగా మారుతోంది...**

హయత్ నగర్, మేజర్ న్యూస్ః మరో రెండు, మూడు రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఇదే సమయంలో తమ పిల్లలను బాగా చదివించాలని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లల్లో చేర్చిన తల్లిదండ్రులు ఖర్చులు తలుచుకుని భయాందోళనకు గురవుతున్నారు. వచ్చిందే అవకాశం కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రైవేట్ విద్యా సంస్థలు అమాంతం ఫీజులు పెంచేస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో నిలువుదోపిడీ చేస్తున్నాయి. మిగతా 2లో




## ప్రశాంతంగా ముగిసిన జీహెచ్‌ఎంసీ 11వ సర్వ సభ్య సమావేశం

### పహల్గాం ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలిపిన సభ్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ 11వ సాధారణ సమావేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో పాకిస్తాన్ టెర్రరిస్టులు అమాయక ప్రజలను పహల్గాంలో కిరాతకంగా చంపిన సంఘటనకు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిగతా 2లో





# ప్రశాంతంగా ముగిసిన జీహెచ్ఎంసీ 11వ సర్వ సభ్య సమావేశం





**మొదటిపేజీ తరువాయి...** ఈ దాడిలో మరణించిన కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతూ చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కౌన్సిల్ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

సభ ప్రారంభానికి ముందు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ... జీహెచ్ఎంసీలో చేపట్టే మౌలిక సదుపాయాల అభివృద్ధికి, సంక్షేమానికి నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన మేరకు గౌరవ ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తూ బల్దియా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రస్తావించారు. నగర ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. నగరంలో ముందస్తు మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్ వలన ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రతి గల్లీని పరిశుభ్రం చేయడమే ప్రధాన లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి పరిశుభ్రమైన నగరంగా ఉండేందుకు దోహద పడుతుందని, అందుకు స్థానిక ప్రజాప్రతినిధులు గౌ.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్లమెంటు సభ్యులను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని అధికారులను కోరారు. నగరంలో ప్రజా సమస్యలను పరిష్కరించుటకు జోనల్ వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని, ముందుగా ఎల్బీనగర్ జోన్ లో నిర్వహించి ఆ సమావేశంలో కార్పొరేటర్లు అడిగిన సమస్యల పరిష్కారం కోసం తగు నిర్ణాయలు తీసుకున్నట్లు తెలిపారు. మిగతా జోన్ లలో కూడా శానిటేషన్, డి-సిల్టింగ్, నాలా అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేసేందుకు అధికారులతో కార్పొరేటర్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు మేయర్ వివరించారు.

మొఘల్ పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ప్రభుత్వ కార్యాలయం ఉన్నందున క్రీడలకు అంతరాయం ఏర్పడుతుందని, క్రీడాకారులు తయారు కావడానికి కార్యాలయాన్ని వెంటనే అక్కడి నుండి తొలగించాలని సయ్యద్ సోహెల్ ఖాద్రీ కోరారు. ఈ విషయం పై కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోయినుద్దీన్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ మెటీరియల్ ను, సమ్మర్ కోచింగ్ లో కాకుండా ముందస్తుగా ఇవ్వాలని తెలిపారు. ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ మాట్లాడుతూ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను కూడా అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ... ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నందున యువత .... అంబర్ పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... అంబర్ పేట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోచ్ లేదని తెలిపారు. వనస్థలిపురం ప్రభుత్వ ప్లే గ్రౌండ్ లో ప్రైవేట్ వ్యక్తులు స్కేటింగ్ రుసుం వసూలు చేస్తున్నారని కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతంలో పేద వాళ్లు ఎక్కువగా ఉన్నారని, ఇందిరమ్మ ఇళ్లను స్థానిక ప్రదేశంలో ఇవ్వాలని, దూర ప్రదేశంలో ఇవ్వవద్దని తెలిపారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతులు సరిగా లేవని తెలిపారు. అందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని తెలిపారు. నగరంలో ఏర్పడే కొత్త కాలనీలలో భవిష్యత్తు ప్రణాళికతో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఎస్.ఎన్.డి.పి ద్వారా నాలా అభివృద్ధి పనులు చేపట్టాలని, పార్కు స్థలాలను కాపాడాలని, జలమండలి, జీహెచ్ఎంసి సమన్వయంతో వర్షాకాలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైల్వే లైన్ల ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి అండర్ పాస్ ల నిర్మాణానికి రైల్వే శాఖ రాష్ట్ర ప్రభుత్వంతో కంట్రిబ్యూషన్ లేకుండా నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. బొల్లారం వద్ద నిధులు మంజూరై ఇప్పటికి 20 ఏళ్లు అయినా ఇంకా ప్రారంభించలేదని అన్నారు. నగరంలో ఆఫీస్ లో కంటే ట్రాఫిక్ లో ఇబ్బందుల పడుతున్నారని తెలిపారు.

నగరంలోని ఫ్లైఓవర్లకు ఉర్దూ బాషలో బోర్డులు పెట్టాలి

: ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్

రాష్ట్రంలో రెండో అధికార భాష ఉర్దూ ఉన్నందున అధికారులు నగరంలోని కొన్ని ఫ్లైఓవర్లకు ఉర్దూ భాషలో పేర్లు పెట్టడంలేదని ఆయన తెలిపారు. వెంటనే ఫ్లైఓవర్లకు ఉర్దూ భాషలో పేర్లు పెట్టాలని ఆయన కోరారు.

మొట్టమొదటి సారిగా సమావేశానికి అధ్యక్షత గా వ్యవహరించిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

మొట్టమొదటి సారిగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె బర్త్ అండ్ డెత్ అంశం పై సమర్థవంతంగా చర్చ నిర్వహించారు. సభ్యులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు అధికారులతో సమాధానం ఇప్పించారు. టీ బ్రేక్ అనంతరం తిరిగి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షత వహించి సమావేశానికి కొనసాగించారు.

ఈ సమావేశంలో జపాన్ బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమావేశం పూర్తయ్యే వరకు వారు సభ తీరును పరిశీలించారు.

ఈ సమావేశంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, శానిటేషన్, బర్త్ అండ్ డెత్, వీధి లైట్లు, అడ్వర్టైజ్మెంట్, డి-సిల్టింగ్ తదితర అంశాలపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయా విభాగాల అధికారులు వివరణ ఇచ్చారు.

ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు విజయశాంతి, బల్మూరి వెంకట్, మిర్జా రియాజ్ ఉల్ హస్సన్ ఎఫెంది, మిర్జా రహమత్ బేగ్, అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు జుల్ఫికర్ అలీ, మాజీద్ హుస్సేన్, కౌసర్ మోయినుద్దీన్, రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కమీషనర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కమీషనర్లు స్నేహ శబరీష్, వేణుగోపాల్, వేణుగోపాల్ రెడ్డి, పంకజ, సుభద్ర, మెయింటెనెన్స్ సి.ఇ సహదేవ్ రత్నాకర్, ప్రాజెక్ట్ సి.ఈ భాస్కర్ రెడ్డి, జోనల్ కమీషనర్లు అపూర్వ చౌహాన్, హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, రవికిరణ్, వెంకన్న, సెక్రటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులుం...!



**మొదటిపేజీ తరువాయి...** ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం అంటూ తల్లిదండ్రులను వేధిస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఫీజులే కాకుండా డొనేషన్, కల్చరల్ యాక్టివిటీస్ పేరుతో పెద్దఎత్తున తల్లిదండ్రులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో వందలాది ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఉన్నాయి. ఆయా స్కూళ్లల్లో ఇప్పుడు విద్యావ్యాపారం మొదలయ్యింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల కోసం ఇతరుల వద్ద చేయి చాపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

భారీ ఎత్తున ఫీజుల దోపిడీ

హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో నర్సరీ నుంచి యూకేజీ వరకు వేల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వారికి నోటికి వచ్చిన మొత్తానికి ఫీజులుగా చెప్పడంలో ప్రావీణ్యం పొందుతున్నారు. ఆపై డిస్కౌంట్ల పేరుతో వంద, రెండు వందలు తగ్గించడం లేదంటే అదీ ఉండదు. ఒక్కో విద్యార్థికి ఒక్కోరకంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. స్కూల్ బస్సుల ఫీజులు అదనం అంటున్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు చిన్నారులకు టెస్టులు నిర్వహిస్తూ అడ్మిషన్లు ప్రారంభించారు. ఈ పరీక్షల్లో పాసైతేనే అడ్మిషన్లు ఇస్తామని తల్లిదండ్రులను భయపెట్టి మరీ ఫీజులు వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు కోరుకున్న పాఠశాలల్లో సీట్లు సాధించడానికి ఫీజులను లెక్కచేయడంలేదు. కార్పొరేట్ పాఠశాలల్లో అయితే ఫీజులు అమాంతంగా పెంచేశారు. ఒలంపియాడ్, ఏసీ తరగతులు వంటి అదనపు సౌకర్యాలంటూ వసూలు చేస్తున్నారు. ఇవే కాకుండా అదనంగా బస్సు ఫీజులు, యూనిఫాం, పుస్తకాలు అంటూ మరో రూ.15వేలకు పైనే ఒక్కో విద్యార్థి నుంచి వసూలు చేస్తున్నారు.

సీబీఎస్ఈ పేరుతో అదనం..

కొన్ని పాఠశాలలు సీబీఎస్ఈ పేరుతో ఫీజులు అదనంగా వసూలు చేస్తున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో అయితే బోర్డులపై సీబీఎస్ఈ సిలబస్ అంటూ ప్రచారం చేసుకుని, తరగతుల్లో మాత్రం సీబీఎస్ ఈ సిలబస్ చెప్పడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో అయితే ఈవెంట్ల పేరుతో విద్యార్థుల నెల రోజుల చదువులను పక్కన పెట్టడమే కాకుండా వేలకు వేలు ఫీజులు వసూలు చేసి మరీ ఈవెంట్లను నిర్వహిస్తున్నాయి. స్కూల్ ఫీజులు కట్టలేక తలలు పట్టుకుంటున్న తల్లిదండ్రులకు ఈ ఫీజులు కూడా అదనపు భారంగా మారున్నాయి.

పుస్తకాల పేరుతో దోపిడీ ప్రభుత్వం నిర్ణయించి ప్రకటించిన ప్రకారం తరగతుల వారీగా పుస్తకాలను తీసుకోవాలి, కానీ ఇది ఆయా డివిజన్లలోని ఏ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అమలు కావడం లేదు. కొన్ని యూనివర్సిటీల పేరుతో ఆ పుస్తకాలు తమ వద్ద మాత్రమే లభిస్తాయని, బయట కొనాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందని భయభ్రాంతులకు గురి చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తరగతులను బట్టి వేళల్లో వసూలు చేస్తూ, నోటు పుస్తకాలు కూడా వారి వద్దే కొనుగోలు చేయాలనే నిబంధనలు పెడుతూ పుస్తకాలు విక్రయిస్తున్నారు. ఇందులో మరో విధానం ఏమిటంటే పాఠశాలల స్థాయి, ప్రాంతాలను బట్టి పుస్తకాల ధరలు కూడా మార్చడం ఆశ్చర్యానికి గురి చేస్తున్న విషయం.

ప్రైవేటుతో అధికారుల కుమ్మక్కు..! ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలతో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలల్లో డ్రెస్‌లు, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, దుస్తులు షూస్, టై వంటివి విక్రయించకూడదు, నిర్ణయించిన ఫీజుల వివరాలను పాఠశాల నోటీసు బోర్డులో ఉంచాలనే నిబంధనలు ఏ ఒక్క స్కూల్‌లోనూ కనిపించడం లేదు. ఆయా పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేపట్టకపోవడం వంటి విషయాలు పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండడంతో ఆ శాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలు మొదలుపెట్టిన వ్యాపారాలపై దృష్టి సారించాలని, తల్లిదండ్రులను అప్పులపాలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ భూనీళా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి 13వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానంద నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ భూనీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 13వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మూడవరోజు స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి కళ్యాణం లడ్డు వేలంపాటలో 1లక్షా 10వేల 116 రూపాయలకు తలాటం రామారావు దంపతులు కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అలాగే మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు కాయితీ యావరెడ్డి, పిల్లి తిరుపతి, సిరికి శ్రీనివాస్, బొల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు....

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విద్యుత్ లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు పనులు కారణంగా ఈ నెల 5 వ తేది గురువారం మౌలాలి 33/11 కెవి ఫీడర్ల లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఇ ఏ. వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి కృష్ణానగర్ ఫీడర్ పరిధిలోని..కృష్ణానగర్ రోడ్ నెంబర్ 1,2,3, మంగాపురం, భక్షీగూడ పార్ట్ లలో ఉదయం 9 గంటల నుంచి 12 వరకూ, అదే విధంగా 11 కేవీ వెంకటేశ్వరా నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు..వెంకటే శ్వరానగర్, రాఘవేంద్ర నగర్ ఇందిరానగర్, ఏపిహెచ్ బీ కాలనీ ఎంఐజీ, ఎల్ ఐజీ, హెచ్ ఐజీ,ఇడబ్ల్యూఎస్, డైమండ్ హిల్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయను న్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అసౌ కర్యాన్ని గమనించి తమకు సహకరించాలని ఏఈ వెంకట్ రెడ్డి కోరారు.

## యు.పి.ఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలి-డి.ఆర్.ఒ. వెంకటాచారి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 8వ తేదిన ఆదివారం రోజున నిర్వహించే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా,పారదర్శంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి అధికారులను సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యుపిఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై సూపర్‌వైజర్లు,అబ్జర్వర్స్,అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను ఎంతో నిబద్ధతతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ పరీక్షకోసం హైదరాబాద్‌లో 22 పరీక్ష కేంద్రాల్లో 8757 మంది అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్ష రాయనున్నారని,ఇందుకోసం ఐదు రూట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్,8వ తేదిన పేపర్-1 ఉదయం 9.30 గంటలనుంచి 11.30 గంటలవరకు, పేపర్-2 ఘధ్యాహ్నం 2.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షకు 30 నిమిషాలకుముందే పరీక్ష గేట్లు మూసి వేయడం జరుగుతుందని, గంటలోపే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. యుపిఎస్సీనిబంధనల మేరకే అభ్యర్థులు ఏలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్ళడానికి అనుమతి లేదన్నారు. గుర్తింపు కార్డులేని వారిని ఏవరికికూడా పరీక్ష కేంద్రాల్లో లేకుండా చూడాలని,పరీక్ష కేంద్రంలోకి ఏట్టి పరిస్థితుల్లోను ఎలక్ట్రానిక్ పరికరాలు,క్యాలిక్యూలేటర్లు,సెల్‌ఫోన్లు,పెజర్స్,బ్లూ టూత్,పెన్ డ్రైవ్స్,స్మార్ట్ వాచ్,ప్రొగ్రామ్ డివైస్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్‌వంటి ఎలక్ట్రానిక్ వస్తువనులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడదన్నారు. పరీక్ష కేంద్రాల్లో టాయ్‌లెట్లు,తాగునీరు,నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డి.సి.పి. భాస్కర్,జి.పి.ఓ. రంజాన్ అలీ, సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లు, బల్దియా, పోలీస్, విద్యుత్, ఆర్టీసి,,పోస్టల్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో వీధి దీపాల సమస్యలపై మాట్లాడిన కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న స్ట్రీట్ లైట్స్ పలు సమస్యలపై మేయర్ ద్వారా అధికారులను ప్రశ్నిస్తూ.. ప్రసంగించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

## ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు కలిశారు. ఈ సందర్బంగా పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు _న్నామని తెలిపారు. స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను దశలవారీగా శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు.

## గురు నానక్ యూనివర్సిటీ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో , ఇంటెలిపాట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మధ్య హైదరాబాద్ క్యాంపస్‌లో పరిశ్రమ-అనుసంధానిత టెక్నాలజీ ప్రోగ్రామ్లను ప్రవేశపెట్టేందుకు బుధవారం ప్రత్యేక ఒప్పందం చేసుకొని సంతకాలు పెట్టారు. ఈ ఒప్పందం ద్వారా విద్యా విశిష్టతను, వాస్తవ పరిశ్రమ అనుభవాన్ని సమపాళ్లలో మిళితం చేసే అత్యాధునిక బీ టెక్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, జీఎన్యూ కంప్యూటర్ సైన్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మిషన్ లెర్నింగ్ (ఎంఎల్) లను కలిగి ఉన్న ఇండస్ట్రీ లింకేజ్‌తో కూడిన బీ టెక్ ప్రోగ్రామ్ ను అందించనుంది. ఈ కోర్సులు విద్య, ఉపాధ్యాయ అవకాశాల మధ్య ఉన్న ఖాళీని పూరించేందుకు రూపొందించబడ్డాయి. విద్యార్థులకు ఆధునిక పాఠ్యపదకాలు, లైవ్ ప్రాజెక్టులు, ప్రత్యక్ష పరిశ్రమ అనుభవం లభిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిపాట్ సీఈఓ, వ్యవస్థాపకుడు శ్రీ దివాకర్ చిట్టోరా, గురు నానక్ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ డా. హెచ్.ఎస్. సైనీ, బోధనా సిబ్బంది, విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గోవధ చట్టాన్ని అమలు చేయాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: గోవధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని బిజేవైఎం హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర ప్రైమ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో హయత్ నగర్ సిఐ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. బక్రీద్ పండుగ సమీపిస్తున్నందు న గోవద జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారు భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీను, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి వారంధ మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కల్సిన కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ అభియాన్ నోడల్ ఆఫీసర్ కె. కిరణ్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో జరుగుతున్న నీటి సరంక్షణ పద్ధతుల పర్యవేక్షణకోసం కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ నుంచి సెంట్రల్ జల శక్తి అభియాన్ నోడల్ ఆఫీసర్ కె. కిరణ్‌రెడ్డి బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నోడల్ అధికారికి ఒక పవర్ పాయింట్ సమర్పిస్తూ,హైదరాబాద్ జిల్లా " ఓవర్ ఎక్స్ ప్లాయిటెడ్" జిల్లాగా గుర్తించబడి ందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నీటి సంరక్షణకోసం వాల్టా చట్టం ఆచరణేకాక,వాన నీటి సంరక్షణకోసం,జలమండలి,బల్దియాద్వారా నీటి సంరక్షణ కట్టడాలను చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. సి.ఎన్.ఓ. కిరణ్‌రెడ్డి తర్వాత భూగర్భ జల శాఖ హైదరాబాద్ జిల్లా శాఖ జిల్లా కార్యాలయంలో ఉన్న జలశక్తి కేంద్రంను ప్రత్యేకంగా సందర్శించి,అక్కడ జరుగుతున్న పనుల గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జల మండలి బోర్డు ఎం.డి. ఆశోక్‌రెడ్డినికూడ కల్సి అక్కడ జరుగుతున్న పనులమీద పవన్ పాయింట్ సమర్పించారు. అక్కడినుంచి సరోజినీదేవి కంటి ఆసుపత్రి,బంజారహిల్స్ రోడ్ నెం-12,అమీర్‌పేట్ మందలంలోని కొన్ని అపార్టుమెంట్‌లలో చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంతృప్తిని వ్యక్తంచేశారు. నోడల్ అధికారి బృందంలో సైంటిస్ట్ డా. సుధీర్, డిప్యూటీ డైరెక్టర్ కె. జగన్నాధరావు,జలమండలి ఒ.ఎస్.డి. జె. నత్యనారాయణరావు, టెక్నికల్ అసిస్టెంట్ శివకుమార్ తదితరులు ఉన్నారు.

### ఆహార భద్రతా కార్డుదారులకు మూడు నెలల సన్న బియ్యంను జూన్,30వ తేదిలోగా తీసుకోవచ్చు-జిల్లా ప్రధాన రేషనింగ్ అధికారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోగల ఆహార భద్రతా కార్డుదారులకు తెలియజేయడమేమగనా జూన్,జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన నిత్యావసర వస్తువులతోపాటు సన్న బియ్యంను జూన్,30వ తేదిలోపల ఏదైనా రేషన్ షాపుల్లో తీసుకోవచ్చని హైదరాబాద్ జిల్లా ప్రదాన రేషనింగ్ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా ఈసారి ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన నిత్యావస్తువులు,సన్న బియ్యంను వినియోగదారులకు అందించేందుకు తగిన నిర్ణయం తీసుకుందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో మొత్తం 6,47,282 ఆహార భద్రతా కార్డులు ఉన్నావని,కేవలం మూడు రోజుల వ్యవధిలోనే,జూన్,3వ తేదినాటికే 18.67శాతం కార్డుదారరులకు అనగా 1,08,867 మంది కార్డు హోల్డర్లకు సన్న బియ్యంతోపాటు నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాలద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సాఫీగా కొనసాగుటలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒకత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం జరిగిందని,దీనివల్ల చౌక ధర దుకాణాల్లో ఏలాంటి సమస్య తలెత్తిన,కార్డుదారులు ఇబ్బంది పడావల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ జిల్లాలోగల ఆహార భద్రతా కార్డుదారులందరు తమకు అందుబాటులోఉన్న రేషన్ దుకాణంవద్ద రేషన్ సరుకులను (నిత్యావసర వస్తువులు,సన్న బియ్యం)ను జూన్ నెల,30వ తేదిలోపు తీసుకోవచ్చన్నారు. సమాయానికి ఏలాంటి అడ్డంకులు లేకుండా, ఏ అడ్డంకులు వచ్చిన ఏలాంటి ఉద్రిక్తతకు గురికాకుండా ,రేషన్ డీలర్స్‌తో పూర్తిగా సహకరించి, ఈ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా రేషనింగ్ అధికారి ఓ ప్రకటనలో కోరారు.

## కేసీఆర్‌కు నోటీసులపై నిరసనగా తెలంగాణ జాగృతి ధర్నా...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃకాళేశ్వరం పై మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై నిరసనగా తెలంగాణ జాగృతి ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ప్రజాక్షేత్రంలో నిర్వహి స్తున్న ధర్నాను ప్రభుత్వం అడ్డుకుం టుందని, జిల్లాల్లోనూ గల్లీగల్లీలోనూ ధర్నా నిర్వహిస్తుమని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పదని తెలంగాణ మొత్తానికి 35శాతం నీళ్ళు అందించే ప్రాజెక్టు అని , హైదరాబాద్‌కు మంచి నీళ్ళు ఇచ్చేప్రాజెక్టు అని కవిత పేర్కొన్నారు మల్లీలెవల్ ఇరిగేషన్ స్కీరం కాళేశ్వరమని, కాంగ్రెస్ ప్రభుత్వం కల కూడా కనలేదని, కేసీఆర్ తెలంగాణ రైతులకోసం, తెలంగాణ సస్యశ్యామలం కావడం కోసం కాళేశ్వరం అనే పెద్ద ప్రాజెక్టుకు రూపకల్పన చేసారని అన్నారు.కేసీఆర్ ఏం తప్పు చేసారని కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని కవిత సూటిగా ప్రశ్నించారు. గోదావరి పెన్నా లింక్ తో మన నీళ్ళు ఆంధ్ర తీసుకెళ్ళడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని ఆమె కోరారు.స్వార్థం,కుట్రతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిందని అన్నారు. చంద్రబాబు చేస్తున్న జలదోపిడీపై మాట్లాడే ధైర్యం బీజేపీ పార్టీ కి లేదన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ ప్రత్యేక బాధ్యత తీసుకుని కేంద్రంలో చెప్పాలని కవిత కోరారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే నీళ్ళకోసమని ఆమె అన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటిన బేగంబజార్‌లోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బేగంబజార్ భగవాన్‌గంజ్‌లోని ప్రముఖ విద్యా సంస్థ అయిన బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో మరోసారి తమ సత్తాను చాటిచెప్పారు. అంతేగాక ఏకంగా వంద శాతం ఫలితాలను సాధిరంచి సరికొత్త రికార్డును సృష్టించారు. తమ పాఠశాల నుంచి 109 మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 26 మంది 500కుపైగా మార్కులు,35మంది 450కుపైగా మార్కులు సాధించి తమ పాఠశాలకే ఎంతో వన్నెను తీసుకువచ్చి సరికొత్త రికార్డును సృష్టించారని పాఠశాల చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ ప్రేరణ సింగ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యంవారు, పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించి, వారిని ఘనంగా సత్కరించారు. ఈసారి జరిగిన పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన లక్షిత యాదవ్ (573),నైనా కేడియా (559),రూబీ మైతీ (558),రిషిత సంఘీ (555),సి. వైష్ణవి (551),ఆర్పన్ కర్ (551),వికాష్ (544), సందీప్ కూయ్‌లా (543),సంజన దేవసీ (541), అమిత్ ఘటా (524),మయూర్ వర్మ (523),పుల్‌కిత్ ఖేమ్‌కా (522),దిర్తీ ఆస్వా (519),నిహారిక అగర్వాల్ (518),కనిష్కా జి.(518),తేజాస్ గుప్తా (511),చిత్రా శర్మ (501)లు అత్యధిక మార్కులు సాధించి తమ పాఠశాల పేరు,ప్రతిష్టలను మరింత చాటి చెప్పారని,తమ పాఠశాలకి చెందిన విద్యార్థులందరు పదవ తరగతి పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణులు కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ పాఠశాలకి చెందిన విద్యార్థులు వంద శాతం ఫలితాలను సాధించడంలో, తమ పాఠశాల యాజమాన్యం,టీచర్ల బృందం,విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రుల కృషి, సహకారంతోనే పాఠశాలనుంచి అత్యధికంగా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పరీక్ష ఫలితాల్లో సరికొత్త సత్తాను చాటిచెప్పారని పాఠశాల చైర్మన్,ప్రిన్సిపల్‌లు తెలిపారు.

## రెండవ రోజు ఘనంగా వనస్థలి శబరిమల అయ్యప్ప దేవస్థానం 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### – విశేషంగా హాజరైన భక్తులు – స్వామి వారికి ప్రత్యేక పూజలు – అన్నదానం నిర్వహించిన ఆలయ కమిటీ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలి శబరిమల అయ్యప్ప దేవస్థానం 28వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవ వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. వేడుకలలో భాగంగా బుధవారం తెల్లవారు ఝూమున గణపతి హోమం, సుబ్రహ్మణ్య హోమం, నవగ్రహ హోమములు, మంత్రపుష్పం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్ర హోమం, సుదర్శన హోమం, మూల మంత్ర హోమములు, అంకురార్పణ, ధ్వజారోహణం, కళాహోమాలు, అవివాహిత దేవత సాయంకాల ఆరాధన పడి పూజ కార్యక్రమాలను బాదంపూడి నాగ సుబ్రహ్మణ్య శర్మ, వల్లంబట్ల కమలాకర్ శర్మల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ వేడుకలను కనుల పండవగా నిర్వహించారు. వేడుకలలో ఆలయ కమిటి చైర్మన్ ఎం. విఠల్ యాదవ్, అధ్యక్షులు జి. దాసుగౌడ్, ప్రధాన కార్యదర్శి వి. ఆనంద్‌రావు, కోశాధికారి బి. అరవింద్‌గౌడ్, సభ్యులు గూడూరు సంజీవరెడ్డి, పున్న ఓంకారరం, సలహాదారు రత్నమాల, ఉపాధ్యక్షులు కృష్ణారావు, సహాయ కార్యదర్శి శ్రీకాంత్ జాదవ్, సభ్యులు గుండం సత్యనారాయణ, ఎం. భాస్కర్‌రావు, కొమ్మిడి కృష్ణారెడ్డి, గోవర్ధన్‌రావు, ప్రేమ్‌రాజ్, సాయి రిషికేష్‌ల పర్యవేక్షణలో వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపిస్తు అయ్యప్ప స్వామి వారి కరుణా కటాక్షాలు అందరికి లభించే విధంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.హఫీజ్పెట్ కి చెందిన లికియా బేగం కు ఎమ్మెల్యే గాంధీ వివేకానంద నగర్ లోని తన కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 32,000/- ముప్పై రెండు వేల రూపాయల విలువ గల చెక్కును కుటుంబ ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ పథకం వల్ల ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద లబ్ధిదారులు వై.నర్సమ్మ, బింగి ఆంజనేయులు, సి.శ్వేతలకు 6.10 లక్షల రూపాయలను మంజూరు అయిన ఆర్థిక సహాయాన్ని బుధవారం ఎమ్మెల్యే వివేకానంద ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్య భవిష్యత్‌కు పెన్నిదిగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాప్ రెడ్డి, వై.పాండు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వికారాబాద్ జిల్లా బాడ్మింటన్ పోటీలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ లోని ఏ జోన్ బాడ్మింటన్ అకాడమీలో వికారాబాద్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. బీఏ వీడి జిల్లా అధ్యక్షుడు కొసరాజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి యు వి ఎన్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ విజేతలకు పి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. టోర్నమెంట్లో వివిధ ప్రాంతాలకు చెందిన 265 మంది క్రీడాకారులు పాల్గొన్నారు సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలను మరిన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి, శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడమేస్త్రి నగర్ లో బుధవారం శ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి, శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహోత్సవంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని శ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి, శ్రీ వీరభద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీస్సులతో అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి, శ్రీ వీరభద్ర స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## లైబ్రరీలో ‘ రేణుకా ఎల్లమ్మ’ పండుగ శోభ..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీరేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో ప్రారంభమయ్యాయి. 6న విగ్రహ ప్రతిష్ట జరుగనుంది.గోపూజ, గణపతి పూజ, పంచగ వ్యప్రాశన, దీక్షాధారణ, రుత్విక్‌వరుణ, యోగశాల ప్రవేశము, అంకురార్పణ, అఖండ దీపారాధన తదితర పూజా కార్యక్రమాలను బుధవారం ఉదయం నిర్వహించారు.అగ్నిప్రతిష్టాపన, మండప పునః పూజలు,క్షీరాధివాసం, జలాధివాసం, నీరాజన మంత్రపుష్పాలు, చతుర్వేదస్వస్తి –తదితర పూజా కార్యక్రమాలను సాయంత్రం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ వేడుకలో గ్రంథాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమలు...బాబోయ్...దోమలు...!

### నియంత్రణ చర్యలు ఏవీ సారూ....? : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ లో విపరీతంగా దోమల బెడద నెలకొన్నా, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ప్రశ్నిం చారు. బుధవారం జరిగిన జీహెచ్ ఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పోరేటర్ మౌలాలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను అధికారు ల దృష్టికి తీసుకుని వచ్చారు. ప్రధానంగా దోమల సమస్య తీవ్రంగా ఉందని , ఫాగింగ్ ముమ్మరం చేయాలని ఆమె అధికారులను కోరారు. చుట్టూ చెరువులు, ఏపుగా పిచ్చి మొక్కలు పెరగటం,మురుగునీరు, అపరిశుభ్ర త అధికంగా ఉండటంతో పాటు ఇటీవల వర్షాలు కూడా కురుస్తుండటంతో దోమలు బెడద తీవ్రంగా ఉందన్నారు. ముఖ్యంగా లార్వా దశలో ఉన్న చిన్న చిన్న దోమలు, ఈగలు బాధ పెరిగిందని, సాయంత్రం చీకటి పడితే ప్రజలు ఆరుబయట నిలబడే పరిస్థితి లేదని, ఇళ్ళలో కూడా దోమలు స్వైర విహారం చేస్తున్నాయని వాపోయారు.ఇకనైనా సంబం ధిత అధికారులు స్పందించి దోమల నివారణ మందు పిచికారీ చేయించడంతో పాటుగా, అంతర్గత వీధుల్లో ఫాగింగ్ చేపట్టాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు

## దేవాలయ నిర్వహణలో బాధ్యతగా ఉండాలి : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: దేవాలయ నిర్వహణలో బాధ్యతగా ఉండాలని నూతనంగా నియమితులైన దేవాలయ కమిటీ సభ్యులకు సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ సూచించారు.అమీర్ పేట డివిజన్ పరిధిలోని శ్రీ వీరాంజనేయ వెంకటేశ్వర షిర్డీ సాయిబాబా దేవస్థానం,శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానాలకు ఇటీవల నూతన కమిటీలు నియమించారు. నియమితులైన ఇరు దేవాలయాల కమిటీ సభ్యులు డాక్టర్ కోట నీలిమను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.తమకు నియామకానికి సహకరించినందుకు గానూ ధన్యవాదాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ వారిపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు.ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేయాలన్నారు.దేవాలయ పవిత్రతను కాపాడాలని,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని తెలిపారు.దేవాలయాల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీనిచ్చారు.కోట నీలిమను కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తో పాటు ఇరు దేవాలయాల నూతన కమిటీ సభ్యులు పి.వెంకటరాఘవేంద్ర రావు,ప్రతాప్ నాయక్,ఎస్.రమేశ్, గోవర్ధన్,బొడ్డు కుమార్ గౌడ్,పద్మావతి గౌడ్,నాగమణి, అనిల్ కుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ఘనంగా డాక్టర్ దాసి నాగరాజు జన్మదిన వేడుకలు

-ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి






కొంపల్లి, మేజర్ న్యూస్ : బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు బుధవారం నిజాంపేట్ లోని వారి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ లు పాల్గొని నాగరాజును శాలువాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లి మాధవి.. గిరి వర్ధిన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి డాక్టర్ దాసి నాగరాజు అని, కారుణ్య వెల్ఫేర్ సంస్థ స్థాపించి ఎంతో మంది నిరుపేదలకు తనకు తోచిన విధంగా పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని అభినందించారు. దాసి నాగరాజు భవిష్యత్తులో ఉన్నత పదవులు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ తన జీవితం పూర్తిగా ప్రజా సేవకే అంకితం చేశానని, త్వరలో మరిన్ని కార్పొరేషన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన బర్త్డే వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి.. సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు, నరేంద్ర చౌదరి, పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ రాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, ఎస్సీ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్, బిజెపి జిల్లా నాయకులు పద్మ ప్రసాద్, రవి యాదవ్, కార్పొరేషన్ బిజెపి నాయకులు కార్తీక్, నారాయణ మూర్తి, డాక్టర్ శ్రీనివాస్, నరేష్ గుప్తా, మైలారం అశోక్ సురేష్, మాల మహానాడు నాయకులు అమృతయ్య, ఎం. ఆర్. పి. యస్ నాయకులు సంజీవ్, వెంకటేష్ ముదిరాజ్, సన్రైజ్ ఎంటర్ప్రైజెస్, క్యూబికల్ కంఫర్ట్ సొల్యూషన్స్ స్టాప్ సభ్యులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

## 69 రోజులకు రూ 3,56,940 ఆదాయం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీని బుధవారం లెక్కించారు. 69 రోజు లకు రూ 3,56,940 ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ.బి. రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు లో ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్రా సుధాకర్, దేవాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సానాధి శంకర్, సభ్యులు హేమంత్ కుమార్, శ్రీధర్ (రాజు) రవీంద్ర రెడ్డి, శ్రీకాంత్, పద్మావతి భక్తులు, రత్నమాల, సూర్య కుమారి, లలిత, పద్మ, నాగరాజు, అన్నపూర్ణ, స్వరాజ్య లక్ష్మీ, నాగమల్లేశ్వరి, వరలక్ష్మి, దివ్య, ధనలక్ష్మి, సీతాలక్ష్మి, గిరీష్,గాంధీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయానికి రూ 2 లక్షల విరాళం అందజేత






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పాత మల్కా జిగిరి పోలీస్ స్టేషన్ సమీపంలోని అత్యంత ప్రసిద్ధి గాంచిన అతి పురాతనమైన శ్రీ హనుమాన్ దేవాలయానికి బుధవారం పలువురు భక్తులు 2 లక్షలు రూపాయలను తమ విరాళంగా అందజేశారు. దాతలు వి.శ్రీనివాస్ గౌడ్, ఎం.శ్రీనివాస్ గౌడ్, ఎం. చెన్నయ్య గౌడ్, ఎం.రాజేష్ గౌడ్, శంకర్ గౌడ్, ఎన్. శ్రీని వాస్ గౌడ్, నరహరి గౌడ్, శ్రీకాంత్ గౌడ్,సాయిగౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం వారు, ఎగ్జిక్యూటివ్ ఆథారటీ డోనర్ డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్ ను కలిసి రూ 2 లక్షల చెక్ ను తమ కుటుంబ విరాళంగా అందజేశా రు. తమ కుటుంబ సభ్యులు అందరి తరుపున దేవాలయానికి రూ 2 లక్షలు తమ విరాళంగా అందజేసినట్లు వారు తెలిపారు.

# కన్నుల పండువగా సాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు ..





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీవారి బ్రహ్మోత్సవాలు రెండో రోజు భక్తులను పరవశింప చేశాయి. బుధవారం శ్రీనివాసుడు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో మొదలైన బ్రహ్మోత్సవాలు సర్వదర్శనం, సహస్రదీపాలంకరణ సేవ, ఏకాంత సేవలతో గోవిందుడు కనువిందు చేశాడు. సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులను ఓలలాడించాడు. శ్రీవారిని దర్శించుకున్న భక్తులు గోవింద నామస్మరణతో మాడవీధులను మారుమోగించారు. ఉదయం 10:30 గంటల ప్రాంతంలో స్నపన తిరుమంజనం సేవకతో అందరినీ కనువిందు చేశాడు. ఒకపక్క కోలాటాలు, మరో ప్రక్క సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను పరవశింపజేశాయి. విశేషంగా తరలివస్తున్న భక్తులతో దేవాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్ల నడుమ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శాంతియుత వాతావరణం లో సాగుతున్నాయి. భక్తులకు ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజనం సదుపాయాలను ఉచితంగా కల్పిస్తూ శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

# గీతం అధ్యాపకురాలు ఝాన్సీకి పీహెచ్‌డీ

## జేఎన్టీయూ హైదరాబాద్ స్నాతకోత్సవంలో ఉప కులపతి చేతుల మీదుగా ప్రదానం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఝాన్సీ రాణి తిరుమలశెట్టి, హైదరాబాదులోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్) నుంచి సీఎస్ఈలో ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్డీ) డిగ్రీని పొందారు.జేఎన్ టీయూ 13వ స్నాతకోత్సవంలో, జేఎన్ టీయూ ఉప కులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఈ డిగ్రీని ఝాన్సీ అందుకున్నారు. జేఎన్ టీయూ కులపతి, తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీయూ) చైర్మన్ ప్రొఫెసర్ టీ.జీ. సీతారాంల సమక్షంలో ఈ పట్టాను ప్రదానం చేశారు. ట్వీట్ల సెంటిమెంటును విశ్లేషించడానికి మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) అల్గోరిథంల అభివృద్ధి అనే అంశంపై ఝాన్సీ చేసిన పరిశోధన, కృత్రిమ మేధస్సు (ఏఐ), సెంటిమెంట్ విశేషణ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో వ్యక్తీకరించిన ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవడానికి నూతన మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ ల రూపకల్పన, అమలుపై ఆమె అధ్యయనం చేశారు. జేఎన్ టీయూ నుంచి పీహెచ్డీ పట్టా పొందిన ఝాన్సీ రాణిని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

# మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు అమెరికాలోని డల్లాస్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి తో కలసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ గూడ్స్ రోడ్ లోని ఈనాడు ఆఫీస్ సమీపంలో శ్రీ పోచమ్మ , శ్రీ ఎల్లమ్మ , శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ముత్యాలమ్మ , శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. శ్రీ పోచమ్మ ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యులు జిల్ల జీత్ రావు, జిల్ల బాబురావు, జిల్ల వెంకటేష్, జిల్ల సంజీవ్, జిల్ల గోపాల్, జిల్ల మధు ల ఆహ్వానం మేరకు శ కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్ .నాగేంద్ర ,కొల్లా శంకర్ , పండుగ సూర్య , కలిగినిడి ప్రసాద్ , పోలె బోయిన శ్రీనివాస్ ,పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# 7సీస్ క్రికెట్, గుర్రపు స్వారీ కేక్ మ్యాచ్ గేమ్

## - పాపులర్ ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్ పునరుద్ధరణ - 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.ఎం.శంకర్

హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ కారణంగా, 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ తన సైట్ %www.onlinereal-games. com%లో వరల్డ్ క్రికెట్ ఛాంపియన్స్ లీగ్, హార్స్ వరల్డ్ రైడ్, కేక్ మ్యాచ్, పజిల్ సార్ట్ గేమ్ అనే మూడు కొత్త గేమ్‌లను తిరిగి ప్రారంభించింది. వరల్డ్ క్రికెట్ ఛాంపియన్స్ లీగ్, హార్స్ వరల్డ్ రైడ్, కేక్ మ్యాచ్, పజిల్ సార్ట్ గేమ్ అనేవి ఆడటానికి ఉచిత గేమ్‌లు, ఇప్పుడు ప్లే స్టోర్, యాప్ స్టోర్ ఇండస్ యాప్‌స్టోర్‌తో సహా ప్రముఖ మొబైల్ ప్లాట్‌ఫామ్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. ఆవిష్కరణ, సృజనాత్మకతతో నిండిన భారతీయ గేమింగ్ ప్రపంచాన్ని ప్రదర్శించడం, పరికరాల్లో ఆటగాళ్లకు అధిక-నాణ్యత గేమింగ్ అనుభవాన్ని అందించడం దీని లక్ష్యం. ఈ గేమ్‌లు ఉత్తమ మొబైల్-ఆప్టిమైజ్ చేయబడిన గ్రాఫిక్స్, నియంత్రణలు, లీగ్‌లు, అన్వేషణలు, ఈవెంట్‌లు మరియు మరిన్నింటిని అందిస్తాయి, మంచి పురోగతి-ఆధారిత వ్యవస్థలతో. ఇవి గేమర్‌లను గేమ్‌తో మరింత కనెక్ట్ చేస్తాయి నిమగ్నం చేస్తాయి. గేమర్‌ల కోసం విస్తృత శ్రేణి గేమ్‌లతో వినియోగదారు-స్నేహపూర్వక అనుభవాన్ని అందించడానికి ఒక ప్రత్యేకమైన ప్లాట్‌ఫామ్‌ను రూపొందించడానికి అత్యంత ప్రజాదరణ పొందిన ఫ్రీ-టు-ప్లే క్యాజువల్ గేమింగ్ వెబ్‌సైట్ %ఝఝఝ.శీఅశ్రీఱఅవతీమఞశ్రీస్త్రుఎవం.ఛీవ% తిరిగి ప్రారంభించబడిందని 7సిస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్ ఎం శంకర్ అన్నారు. అవార్డు గెలుచుకున్న ఫ్రీ-టు-ప్లే ఆన్‌లైన్ గేమింగ్ పోర్టల్ %ఝఝఝ.శీఅశ్రీఱఅవతీమఞశ్రీస్త్రుఎవం.ఛీవ ్రాజ% మొబైల్ పరికరాల్లో అందుబాటులో ఉన్న 150 పైగా కంటే ఎక్కువ వెబ్ ఆధారిత గేమ్‌ల సేకరణను అందిస్తుంది. సంవత్సరం చివరి నాటికి దాని గేమ్ లైబ్రరీని రెట్టింపు చేయాలనే ప్రణాళికలతో, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గేమర్‌లకు మరింత గొప్ప అనుభవాన్ని అందించడానికి ప్లాట్‌ఫామ్ సిద్ధంగా ఉంది.

## ఆచార్య పంచెకు ఆత్మ జోడించిన రామరాజ్ - దుష్యంత్ శ్రీధర్‌తో సాంస్కృతిక సహకారం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ ఆధ్యాత్మిక వారసత్వానికి నూతన దారులు చూపించేలా, ప్రముఖ వస్త్ర బ్రాండ్ రామరాజ్ కాటన్ మరియు సనాతన ధర్మ ప్రచారకులు దుష్యంత్ శ్రీధర్ మధ్య ఓ విశిష్ట భాగస్వామ్యం ఏర్పడింది. సంప్రదాయ బద్ధమైన "ఆచార్య పంచకచం పంచె" కు ప్రాచుర్యం కల్పించేందుకు రూపొందించిన ఈ సాంస్కృతిక కార్యక్రమం, భారతీయ సంస్కృతిని గౌరవించే ప్రతి ఒక్కరికి గర్వకారణంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు కె.ఆర్. నాగరాజన్ మాట్లాడుతూ %-% "రామరాజ్ కాటన్ పంచెకు పర్యాయపదంగా భారతదేశం అంతటా ప్రసిద్ధి చెందింది. నాలుగు వేల రకాల పంచెలను రూపొందిస్తూ మేము కొనసాగుతున్న ఈ ప్రయాణంలో, ఆచార్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పంచకచం పంచెను ప్రపంచ వేదికపై చాటి చెప్పే బాధ్యత దుష్యంత్ శ్రీధర్ లాంటి వారిదే. ఆయన్ని బ్రాండ్ అంబాసిడర్‌గా కాకుండా, సాంస్కృతిక సహచరుడిగా భావిస్తున్నాం." అని వివరించారు. ఆచార్య పంచె రూపకల్పన వెనుక ఉన్న దార్శనికతను గురించి మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక దుస్తు కాదు. ఆధ్యాత్మికత, భక్తి, సంస్కృతికి గుర్తింపుగా నిలిచే ఒక జీవన శైలికి సూచిక. దీనిలో ప్రతి మడత, ప్రతి నూలు కూడా ధర్మాన్ని పరిరక్షించాలన్న సంకల్పంతో అల్లబడింది," అని ఆయన వివరించారు. ఈ భాగస్వామ్యంపై స్పందించిన దుష్యంత్ శ్రీధర్ %-% "శివుడే రాముడిని శ్రేష్ఠుడిగా పేర్కొన్న తీర్పు వెనుక ఉన్న తాత్పర్యాన్ని మనం విశదీకరించుకోవాలి. 'రామరాజ్' అనే పేరు ఉన్న బ్రాండ్‌తో నేను భాగస్వామిగా ఉండటం నా అదృష్టం. వేదాంత ఆచార్యుల వంశాన్ని గౌరవిస్తూ ఈ పంచెలను ప్రపంచానికి అందజేయడం ఒక గొప్ప సంప్రదాయానికి సెల్యూట్ ఇవ్వడమే." అని భావోద్వేగంగా తెలిపారు. పండుగలు, పూజలు, మతాచారాలు వంటి పవిత్ర సందర్భాల్లో ధరించేలా రూపొందించబడిన ఈ పంచెలు, సంప్రదాయబద్ధతకు పునాది వేసే ప్రయత్నంలో భాగంగా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు తన మూలాలను గౌరవించాలన్న పిలుపు ఈ భాగస్వామ్యంలో వినిపించనిపిస్తుంది. ఈ విధంగా రామరాజ్ కాటన్ %-% దుష్యంత్ శ్రీధర్ కలయిక, భారతీయ సంప్రదాయ వస్త్రానికి మాత్రమే కాదు, సనాతన ధర్మానికి కూడా సజీవ స్వరూపంగా నిలుస్తోంది.

# వైదేహినగర్ సాయిబాబా టెంపుల్ వద్ద పగిలిన వాటర్ పైప్ లైన్

### మూడు రోజులుగా నిలిచి పోయిన నీటి సరఫరా

### ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి వైదేహినగర్ సాయిబాబా గుడి వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల మూలంగా వాటర్ పైప్ లైన్ పగిలి పోయింది. పైప్ లైన్ పగిలి పోవడంతో సాయిబాబా దేవాలయం ఎదురు ఎన్జీఓస్‌కాలనీ లోని పలు వీధులకు నీటి సరఫరా నిలిచి పోయింది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు మార్చి రోజు వచ్చే నీటి సరఫరా ఆగిపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని, ఎంత సాంకేతికత పెరిగినా కూడా పగిలిన పైప్ లైన్‌ను తిరిగి వెంటనే మరమ్మతులు చేయించడంలో సంభందిత అధికారులు అలసత్వం వహిస్తున్నారని తద్వారా తామంతా నీటి సరఫరా లే ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. పగిలిన పైప్ లైన్ మరమ్మతులు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం మూలంగానే తామంతా ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోయారు. ఎన్నో సంవత్సరాల తరువాత సాయిబాబా దేవాలయం ప్రాంతంలో మేజర్ సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంతో పాటు ఆ ప్రాంతంలో సిసి రోడ్డు నిర్మాణం సాగడం హర్షించదగ్గ విషయమని, రోడ్డు నిర్మాణ సమయంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, రోడ్డుపై నీరు నిలువ కుండా తిరిగి డ్రైనేజీ సమస్య రాకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కాలనీ వాసులు అధికారులు, కాంట్రాక్టర్‌ను కోరారు.

పైప్ లైన్ మరమ్మతులు చేయించాం నీటి సరఫరాకు అంతరాయం లేదు

జలమండలి అధికారి సిరివెన్నెల

సాయిబాబా గుడి వద్ద సిసి రోడ్డు పనులు జరుగుతున్న మూలంగా పైప్‌లైన్ కొంత మేర దెబ్బతినడం వల్ల ఒక రోజు నీటి సరఫరా నిలిచిపోయింది. పైప్ లైన్ మరమ్మతులు చేయించాం. నీటి సరఫరా సజావుగా సాగుతుందని జలమండలి అధికారి సిరివెన్నెల వివరించారు.

## చర్మ నిపుణుల సహకారంతో తయారు చేసిన ప్రొడక్ట్స్‌తోనే చర్మానికి సౌందర్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చర్మ నిపుణుల సహకారంతో తయారు చేసిన ప్రొడక్ట్స్ చర్మానికి సేఫ్ గా ప్రభావవంతంగా ఉంటాయనీ ఓ3 ప్లస్ ప్రొఫెషనల్ ఫేషియల్స్ హెడ్ వినీత్ కపూర్ అన్నారు. కాఠియావార్ స్టోర్స్ ఆధ్వర్యంలో, కెఎస్ ప్రొఫెషనల్ - సలోన్ ఎక్విప్మెంట్ స్టోర్ లో ఓ3 ప్లస్ స్కిన్ సొల్యూషన్ ఫేషియల్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక చర్మ సమస్యలకు వేపలు మెలాస్మా, ట్యాన్, డ్రైనెస్ లాంటి చర్మ సమస్యలకు తగిన విధంగా డిజైన్ చేసి వేర్వేరు కిట్‌లు ఉంటాయన్నారు. ఇంటర్నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్స్ తో తయారవుతాయన్నారు. జెన్యూయిన్ క్లోజ్ టు క్లినికల్-గ్రేడ్ పదార్థాలు వాడుతారాని, స్కిన్ కేరు ట్రీట్‌మెంట్‌ను ప్రొఫెషనల్ మసాజ్, క్లీన్సింగ్, స్క్రబ్బింగ్ మాస్క్‌తో కలిపి ఉత్తమ అనుభవాన్ని అందిస్తారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యూర్ కపూర్, ఈ కార్యక్రమానికి కాఠియావార్ స్టోర్స్ హెడ్స్ మయూర్ దోషీ, సచిన్ దోషీ, దేవాంగ్ దోషీ తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజిక్ రంగంలో అపార అవకాశాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సంగీతం మనసుకు ఉల్లాసాన్ని నింపుతోందని, అదే పాటుగా మ్యూజిక్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని ప్రముఖ నటుడు నవదీప్ అన్నారు. పంజాగుట్టలో ఔత్సాహిక మ్యూజిక్ ట్రైనర్స్ దీపక్, విశ్వజిత్, త్రిలోక్ చందర్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన బీట్ కోర్ట్ మ్యూజిక్ అకాడమీని ఆయన నటుడు వంశీ చాగంటితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవదీప్ మాట్లాడుతూ, "తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్న వారు కూడా మంచి సంగీతాన్ని విన్నపుడే వారి మనసు హర్షాతిరేకంతో నిండిపోతుంది. సంగీతంలో శక్తి ఉన్నది. అలాంటి సంగీత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నమే ఈ అకాడమీ ద్వారా జరుగుతోంది" అని అన్నారు. నటుడు వంశీ చాగంటి మాట్లాడుతూ, "ఈ తరహా మ్యూజిక్ ట్రైనింగ్ ప్లాట్‌ఫామ్స్ యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడతాయి. సంగీతం అంటే కేవలం గానం మాత్రమే కాదు, దాని వెనుక ఉన్న సాంకేతికతను నేర్పించడంలో బీట్ కోర్ట్ ప్రత్యేకత వహించనుంది" అన్నారు. బీట్ కోర్ట్ నిర్వాహకుల్లో ఒకరైన దీపక్ మాట్లాడుతూ, "సంప్రదాయ సంగీతంతో పాటు వెస్ట్రన్ మ్యూజిక్ నేర్పిస్తున్నాం. స్వల్పకాలిక కోర్సులతోపాటు ఒక సంవత్సరం పాటు డిప్లమా కోర్సు కూడా అందుబాటులో ఉంది. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అందించటం ద్వారా విద్యార్థులు సినీ పరిశ్రమతో పాటు, స్టేజ్ లైఫ్‌లోనూ సత్తా చాటగలుగుతారు" అని వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు తమ అభిరుచిని వెల్లడిస్తే, దానికి అనుగుణంగా తర్ఫీదు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



కాప్రా, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధ వారం గాంధీభవన్ లో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దయానంద్, కొండ స్వామి, గగన్ కుమార్, జగన్ యాదవ్, ఇందర్ కుమార్, శివకుమార్ నేత, గౌస్, రవీందర్, రవి, శ్రీధర్ తదిత రులు మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిశారు. ఈ సందర్భంగా వినతి పత్రం సమర్పించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని, ఉద్యమకారునికి గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు 20 శాతం కోట, సంస్కృతి కళా ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాలతో పాటు పదివేల కోట్ల బడ్జెట్ తో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, ఈ సమస్యలను తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.

# అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి .. కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న సెవరేజ్ పైపు లైన్ పనులను కాలని అసోసియేషన్ సభ్యులతో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి ఏఈ ప్రియాంక, జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్ కాలనీ వాసులతో కలసి జరుగుతున్న పనులను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రజలకు ఇబ్బంది లేకుండా చేపట్టాలి అని అన్నారు. డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్, డైమండ్స్





కాప్రా, మేజర్ న్యూస్: బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ ఎ.ఎస్.రావు నగర్ లోని రాధిక ఎక్స్ రోడ్ ప్రాంతానికి కొత్తగా మార్చబడిన షోరూమును బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ షోరూమ్ మరింత విశాలమైన స్థలానికి మార్చడంతో వినియోగదారులకు మెరుగైన షాపింగ్ అనుభూతిని అందిస్తుంది. మలబార్ మేనేజ్ మెంట్ బృందం వినియోగదారులు, శ్రేయాభిలాషుల సమక్షంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డి, ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష రెడ్డి హజరై ఈ షోరూమును ప్రారంభించారు. ఈ మలబార్ షోరూము కస్టమర్ల విభిన్న అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన బంగారం, వజ్రాలు, అస్కట్ మరియు జెమ్ స్టోన్ ఆభరణాల సేకరణలను విస్తృత శ్రేణి నుండి ఎంచుకోవడానికి గొప్ప అవకాశం కల్పించింది. సాటి లేని ఉత్పత్తి వైవిధ్యాన్ని ప్రదర్శించే ఎన్నో అంశాలు ఒకే షోరూములో లభించేలా చేయడం మలబార్ సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.ఈ షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, మలబార్ గోల్డ్ డైమండ్స్, అనేక అద్భుతమైన ప్రారంభ ఆఫర్లను ప్రవేశపెట్టింది. వినియోగదారులు కొనుగోలు చేసే బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25% వరకు తగ్గింపు, జెమ్ స్టోన్ %ద% ఆన్ కట్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25% తగ్గింపు మరియు వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ ప్రత్యేక ఆఫర్లు 2025 జూన్ 10వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి మరియు నియమ, నిబంధనలు మరియు షరతులకు లోబడి ఈ ఆఫర్లు వర్తిస్తాయి. ఈ సందర్భంగా మలబార్ ప్రతినిధి మాట్లాడుతూ.. మా కస్టమర్లకు మెరుగైన సేవలందించడానికి మరియు వారికి మరింత ఆనందదాయకమైన మరియు వ్యక్తిగత షాపింగ్ అనుభూతిని అందించడానికి

కొత్తగా రాధిక ఎక్స్ రోడ్ లో విశాలవంతమైన షో రూం ఏర్పాటు చేశామన్నారు. ఈ షోరూమ్ లో మలబార్ అందిస్తున్న ప్రత్యేకమైన బ్రాండ్ల నుండి సిగ్నేచర్ కలెక్షన్లు ఉన్నాయి. వీటిలో 'మైన్' డైమండ్ జ్యూవెలర్, 'ఎం' అన్కట్ డైమండ్ జ్యువెలరీ, 'డివైన్' ఇండియన్ హెరిటేజ్ జ్యూవెలరీ 'ఎమ్బ్రిక్స్' హ్యాండ్ క్రాఫ్టెడ్ డిజైనర్ జ్యూవెలర్, ప్రీసియా విలువైన రత్నాభరణాలు, 'విరాజ్' రాయల్ పోల్కీ జ్యువెల రీ ఉన్నాయి. ప్రతి ఆభరణం మలబార్ యొక్క హస్తదభ ప్రావీణ్యాన్ని వీణ్యాన్ని ప్ర ప్రదర్శించడమే కాకుండా సూక్ష్మ వివరాలు పొందుపరచడం జరిగింది. భిన్న అభిరుచుల వారికి, విభిన్న ప్రాధాన్యతలు కల వారికి, వివిధ సందర్భాలకు సరిపోయే ఆభరణాలను వారి బడ్జెట్ లో అందిస్తుంది.

బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా, మలబార్ గోల్డ్ డైమండ్స్ అత్యున్నత నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉంటుంది. బంగారాన్ని చట్టబద్ధమైన, ధృవీకరించ బడిన మూలాల నుండి మాత్రమే సేకరిస్తారు. హెచ్ యుఐడీ హాల్మార్క్తో ధృవీకరించబడుతుంది. అంతేకాకుండా వజ్రాలు అన్నీ ఐజీఐ –ఐజీఏ సంస్థలచే ధృవీకరించబడతాయి. ఎల్ బీఎంఏ, డీజీడీబీ ఆమోదిత శుద్ధి కర్మాగారాల నుండి సేకరించిన బంగారాన్ని మలబార్ బ్రాండ్ ప్రత్యేకంగా అందిస్తుంది. బంగారం, వజ్రాల మార్పిడిపై 100% మారకపు విలువ, పారదర్శక ధర, ధృవీకరించబడిన రత్నాలు, వజ్రాలు, జీవితకాల నిర్వహణ హామీ, నైతిక బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ మొదలైనవి ఉన్నాయి.

మలబార్ గోల్డ్ డైమండ్స్ గురించి...

1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రముఖ భారతీయ వ్యాపార సమ్మేళన సంస్థ అయిన మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన వ్యాపార సంస్థ, 6.2 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్తో, ప్రపంచ వ్యాప్తంగా అరవ అతిపెద్ద ఆభరణాల రిటైలరీగా మలబార్ నిలిచింది. డెలాయిట్ లగ్జరీ గూడ్స్ వరల్డ్ ర్యాంకింగ్లో 19వ ర్యాంక్ సాధించింది. 13 దేశాలలో 390 కంటే ఎక్కువ షోరూమ్లతో బలమైన రిటైల్ నెట్వర్క్ ను కలిగి ఉంది మలబార్ గోల్డ్ డైమండ్స్ అలాగే భారతదేశం మీడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యుఎస్ఏ, యూకే, కెనడా, ఆస్ట్రేలియా దేశాల్లో ఎన్నో కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు, హెూల్సేల్ యూనిట్లు మరియు కర్మాగారాలను కలిగి ఉంది. వినియోగ దారులు తమకు ఇష్టమైన ఆభరణాలను ఎప్పుడైనా, ఎక్కడైనా కొనుగోలు చేయడానికి %ఞఞ.ఝశ్రీఖఝతీస్త్రశీశ్రీఝఱఅఝఎఱఝఎశీఅఎం.ఒశీఎ% వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ షాపింగ్ చేయవచ్చు. 25కు పైగా ప్రత్యేక బ్రాండ్ల ద్వారా, ప్రపంచ వ్యాప్తంగా 15 మిలియన్ల కస్టమర్ బేస్కు సేవలు అందిస్తుంది నులబార్ గోల్డ్ డైమండ్స్, అంకితభావంతో పని చేసే 22,000 మంది ఉద్యోగులతో కూడిన వర్క్ ఫోర్స్ నిరంతరం మలబార్ విజయానికి మద్దతు ఇస్తుంది

# సర్వేలు రాజకీయాల్లో కీలకంగా మారాయి - కేకే సర్వే అధినేత కిరణ్ కొండేటి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : రాజకీయాలపై పలు సంస్థలు చేస్తున్న సర్వేలు కీలకంగా మారుతున్నాయని, అవి ఎంతో సమాచారాన్ని ఆయా పార్టీలకి అందజేస్తున్నాయని కేకే సర్వే అధినేత కిరణ్ కొండేటి అన్నారు. బుధవారం మాదాపూర్ లోని వెస్టిన్ హెూటల్లో ఆయన పారా వీల్ పేరుతో ఏర్పాటుచేసిన మొబైల్ అప్లికేషన్ ను ప్రఖ్యాత వ్యాఖ్యాత సుమ కనకాల తో కలిసి ఆవిష్కరించారు. ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నవారితో పాటురాజకీయాల్లో రాణించాలనుకునే వారికి తాము తీసుకొచ్చిన ఈ పారా వీల్ అనే అప్లికేషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం తాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల సమగ్ర సమాచారాన్ని ఈ అప్లికేషన్లో ఉంచామని ఈ సమాచారం రాజకీయాల్లో రాణించాలనుకునే వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఒక్కో నియోజకవర్గంపై 36 అంశాల 100 పేజీలకు తగ్గకుండా సమాచారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో ఉండే జనాభాతో పాటు, మండలాలు, గ్రామాలు, బూత్ స్థాయి లో ప్రతి అంశాన్ని ప్రస్తావించడంతోపాటు అక్కడ ఉన్న సమస్యలను సైతం అప్లికేషన్ లో తెలుసుకోవచ్చునని అన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు ఏం కోరుకుంటున్నారు వారికి ఏం సమస్యలు ఉన్నాయి అనే సమాచారం కూడా ఉంటుందన్నారు. తాము తాజాగా ఏపీలో కొన్ని అంశాలపై సర్వే చేశామని వాటి వివరాలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రవీణ్, సాయి, తిరుమలేష్, గంగాధర్, యోగేశ్వర్ రెడ్డి, సాంబశివ, సుశాంత్ పాల్గొన్నారు.

## తెలుగు గానగంధర్వుడికి స్మారక చిహ్నం ఏర్పాటు నిర్ణయం హర్షణీయం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలుగు గానగంధర్వుడిగా విశ్వవ్యాప్తంగా గౌరవం పొందిన ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని 'ది మ్యూజిక్ కల్చరల్ అసోసియేషన్' పేర్కొంది. బాలసుబ్రమణ్యం 79వ జయంతి సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత రామరాజు, కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడారు. సుమారు 50 ఏళ్ల పాటు 45 వేలకుపైగా పాటలు పాడిన ఎస్పీబీ, తెలుగుజాతి ప్రతిష్టను ప్రపంచానికి చాటారని వారు అన్నారు. తెలుగు కళా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఈ మహాగాయకుడి విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేయాలని తమ విన్నవించడాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులు సానుకూలంగా స్వీకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఆలూరి, ధర్మతేజ, సురేఖమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరుకాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని కోరారు. అదేవిధంగా పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాల బాలరాజు,పగడాల వెంకటేష్ పాల్గొన్నారు.

## స్టార్ సర్కిల్ ఆవిష్కరణ పచ్చదనానికి ప్రైవేట్ భాగస్వామ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో, నానక్‌రామ్‌గూడా జంక్షన్‌లోని సర్కిల్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో స్టార్ హాస్పిటల్స్ ముందుకొచ్చింది. ఈ భాగస్వామ్యంతో అక్కడి రౌండ్ అబౌట్ కు "స్టార్ సర్కిల్" అనే పేరు పెట్టి, అందం, పచ్చదనం కలగలిపిన ఒక హరిత ప్రదేశంగా తీర్చిదిద్దారు.మధ్యలో ప్రత్యేకంగా రూపొందించిన స్టార్ ఆకారపు శిల్పం ఈ ప్రదేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చుట్టూ పుష్పాలు, మొక్కలు, చిన్న తోటలు ఏర్పాటు చేయబడిన ఈ ప్రాంతం, ప్రయాణికులకు ప్రశాంతతనిచ్చే కొత్త కోణంగా నిలుస్తోంది. ఎచ్ఏండిఎ చే నిర్వహించబడుతున్న ఈ ప్రాంత నిర్వహణలో,మొక్కల సంరక్షణలో స్టార్ హాస్పిటల్స్ తమ బాధ్యతను స్వయంగా చేపట్టింది. ఈ స్టార్ సర్కిల్ ను డా. గోపిచంద్ మన్నం , సీనియర్ కార్డియోథోరాసిక్ సర్జన్, ఛైర్మన్, స్టార్ హాస్పిటల్స్, హెచ్ఎండిఏ డైరెక్టర్, అర్బన్ ఫారెస్ట్రీ, కే శ్రీనివాస్, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డా. గోపిచంద్ మన్నం మాట్లాడుతూ.. స్వచ్ఛమైన, పచ్చదనంతో నిండిన పరిసరాలు ఆరోగ్యానికి పునాదిగా ఉంటాయి. మేము చేస్తున్న ఆరోగ్య సేవలకు అదనంగా, నగర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం మాకు గౌరవంగా ఉందని తెలిపారు.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రైవేట్ రంగం నుంచి ఇలాంటి మద్దతు రావడం నగర అభివృద్ధికి దోహ దప డుతుంది. ప్రజల మద్దతుతో పాటు సంస్థలు కూడా ముందుకు వస్తే హైద రాబాద్ మరింత ఆకర్షణీయంగా మారుతుంది అన్నారు. స్టార్ సర్కిల్ నానక్ రామ్‌గూడాలో ప్రజల చూపును ఆకర్షించే చక్కని హరిత ప్రదేశంగా నిలుస్తోంది.

## జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో... మల్కాజిగిరి సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**-వార్డు కార్యాలయాలను, కమ్యూనిటీ హాలుగా మార్చి అందుబాటులోకి తేవాలి -మచ్చ బొల్లారం డివిజన్‌లోని హిందూ స్మశాన వాటికను పరిరక్షించాలి -సఫిల్ గూడ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద సిల్ట్ తీయాలి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బుధవారం నిర్వహించిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో మల్కాజిగిరి నియోజకవర్గం సమస్య లపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గళం విప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..రైల్వే బోర్డు సెప్టెంబర్ 2022 తీర్మానం ప్రకారం... రైల్వే లెవెల్ క్రాసింగ్ లు ఆర్ యుబిల నిర్మాణం కోసం 100% నిధులు ఇస్తామని ఎన్వోసీలు తీసుకొని, జలమండలి, విద్యుత్, టౌన్ ప్లానింగ్ వివిధ శాఖలతో సమన్వయంతో ఎన్వోసీ తీసుకొని, ఆర్ యుబీ నిర్మాణం అనుమతి తేవాలంటే సంవత్సర కాలం సమయం పట్టిందన్నారు. ఆర్ యుబి నిర్మాణాల కోసం రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో చుట్టూ తిరిగి అక్కడ రేట్లు ఎంత ఉన్నాయి కంపెన్సేషన్ ఇవ్వడానికి ఎంత కావాలని అడిగారు. ఉదాహరణకు వాజ్ పే య్ నగర్ ఆర్ యుబీ నిర్మాణానికి రూ 74 కోట్లు ఇస్తామని రైల్వే బోర్డు చెప్పినాక కూడా, మన వాళ్లు బండగుర్తు లాగా ఇంతవుతుం దని చెప్పేస్తున్నారు. సరిగ్గా వివరాలు లేక ఆ ఫైల్ ను వెనుకకు పంపిస్తుండటంతో మరిం త ఆలస్యం అవుతుందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు ఆఫీసులకు తాళాలు వేసి నిరుపయోగంగా ఉన్న వార్డు కార్యాల యాలను, కమ్యూనిటీ హాలుగా మార్చి కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. వెంకటాపురం డివిజన్ అశోక్ నగర్ హరిజన బస్తిలో ఉన్న వార్డు కార్యాలయం నిరూపయోగంగా ఉన్నాయని, వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధి లోని హిందూ స్మశాన వాటికను పరిరక్షించాలని కోరారు. సర్వే నెంబర్ 198 ,199 లో గల హిందూ స్మశాన వాటిక లో రెండు ఎకరాలలో డంపిం గ్ యార్డ్ నిర్మించి రాంకీ సంస్థకు అప్పగించా రు. ఈ రెండు ఎకరాల స్థలం డంపింగ్ యార్డ్ కు కేటాయించారని స్థానిక జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ అంటున్నారని, అది హిందూ స్మశాన వాటిక స్థలం అని స్థానిక ఎమ్మార్వో, కలెక్టర్ కు వివరణ ఇచ్చారని చెప్పారు. ఇకనైనా హిందూ స్మశాన వాటికను పరిరక్షించాలని ఎమ్మెల్యే కోరారు. మల్కాజి గిరి డివిజన్ సఫిల్ గూడ లోని సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టీపీ) నిర్మాణం వద్ద చెక్ డ్యాం కట్టేటప్పుడు సిల్ట్ తీయకపోవడం తో చెత్త పేరుకు పోయి, దాని వెనుక ఉన్న బలరాంనగర్ కాలనీలో నీరు నిలిచి, అక్కడ ఉన్న మురుగునీరు రాకుండా రివర్స్ పోతుం దని తెలిపారు. దీంతో పరిసర కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, సిల్ట్ తీయాలని ప్రైవేట్ కాంట్రాక్టర్లకు మెగా ప్రాజెక్టు జిహెచ్ఎంసి అప్పగించగా, ఏడాదిగా కోట్లాది రూపాయల ప్రజా ధనం



వృధా అవుతుంది తప్పా, ఎన్ని సార్లు సిల్ట్ తీయమని అడిగినా మెగా ప్రాజెక్ట్ కాంట్రాక్టర్, జిహెచ్ఎంసి అధికారులు ఎవరూ మాకు సంబంధం లేదు అంటున్నారని తెలి పారు. మురుగు నీరు వచ్చి ఓవర్ ఫ్లో అయి, అదే నీరు చెరువులోకి పోతుంది కోట్లాది రూపా యల ప్రజాధనం పెట్టి దానిని ఏ విధంగా నిరుపయోగంగా ఉంచారని ఎమ్మెల్యే ప్రశ్నిం చారు. ప్రజలకు ఇది ఉపయోగించు కునే పరిస్థితి లేదు. సిల్ట్ తీయకపోవడంతో నీరు పైనుంచి ఓవర్ ఫ్లో అవుతుంది. ప్రతి ఎస్టిపి దగ్గర ఫ్లోమీటర్ పెట్టి చెక్ చేయాలని ఆయన కోరారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో పారిశుద్ధ కార్మికుల సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవా లన్నారు. పారిశుద్ధ కార్మికులు 476 మంది ఉన్నారు. అందులో డెత్ కేసులు, డిలీట్ చేయబడ్డ వారిని కలిపి 38 మంది ఉన్నారు. వారాంతపు సెలవుల పైన 50 నుంచి 52 మంది విధులకు హాజరు కారని, రోజు పని చేసేవారు కేవలం 360 నుంచి 370 మంది మాత్రమే ఉంటారని ఎమ్మెల్యే చెప్పారు. కానీ, రోడ్డు సాంద్రతను బట్టి కనీసం 760 మంది పారిశుధ్య సిబ్బంది అవసరం ఉంద న్నారు. ఏఎంహెచ్ ఓ ల దృష్టికి తీసుకెళ్లినా పారిశుద్ధ కార్మికుల సిబ్బంది కొరత ఉందని వారంటున్నారని,ఈ సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మల్కాజిగి రి, అల్వాల్ సర్కిల్ లో సిఆర్ఎం పీ రోడ్లు వారి కాంట్రాక్టు ప్రకారం ఒక్క పని, నిర్వహణ సరిగ్గా లేదని తెలిపారు. ఈ సమస్యను జోనల్ కమిషనర్ లు పట్టించుకోవడం లేదని, రోడ్ల కింద ఉన్న నాలాలను ఎక్స్పాన్షన్ చేయాలని, ఫుట్పాత్ లు నిర్మించాలని కోరి నా చేయడం లేదన్నారు. వీటిపై విజిలెన్స్ టీం వేయాలని, విజిలెన్స్ టీమ్ లో తనను మెంబర్ గా నియమించాలని ఎమ్మెల్యే సూచించారు. జోనల్ కమిషనర్లు రివ్యూ మీటింగ్లు పెట్టడం లేదని, ఆరు నెలల కాలం అయితే వారు బయటపడిపోతారని, అధికా రులు అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. ఇక నైనా ప్రజా సమస్యలను పరిష్కారించాల న్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియో జకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన నూతన ప్రతిపాదనలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ కు అందజేశారు.

## మానసిక రోగులు అస్వస్థత ఘటన దురదృష్టకరం

**– మంత్రి దామోదర రాజ నర్సింహ**

**– బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడి**



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. కలకలం రేపిన మానసిక రోగుల అస్వస్థత ఘటనపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. విచారణలో భాగంగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ఎర్రగడ్డ మెంటల్ హాసుపత్రిని బుదవారం సందర్శించి ప్రస్థుత పరిస్థితిపై హారా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా స్వీటు పంపిణీ కారణంగా రోగులకు ఫుడ్ పాయిజన్ అయినట్లు అనుమానం ఉన్నా హాసుపత్రికి సరఫరా అవుతున్న త్రాగు నీరు తదితర అహార పదార్థాల శాంపుల్స్ తీసి లాబ్‌కు పంపించాము .రోగులకు డైట్ అందజేస్తున్న కంట్రాక్టర్‌ను వెంటనే రద్దు చేయడంతో పాటు పూర్తి వివరాల సేకరణకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రిపోర్టు వచ్చిన అనంతరం బాధ్యులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనలో ఒక్కరు మృతి చెందడం తీవ్రంగా బాధించినా అస్వస్థతకు గురి అయిన 92 మందిలో 18 మంది గాంధీ, ఉస్మానియా హాసుపత్రుల్లో చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు మిగిలిన వారు ఇక్కడే మేల్ వార్డులో ఆరు టీంల డాక్టర్ల బృందం పర్యవేక్షనలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ఉన్నతధికారులు, హాసుపత్రి సూపరింటెండెంట్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫలమండి డివిజన్ పరిధిలో పరిమితులు మించి నిర్మాణాలు




సీతాఫల మండి మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఇష్టాను సారంగా నిర్మాణాలు ముఖ్యంగా నామాలగుండు నుండి చిలకలగూడ వెళ్లే దారిలో అమరావతి మాణిక్య మాంటిసోరి స్కూల్ ఎదురుగా పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రిలో ధన్వంతరీ ప్రత్యేక వార్డును ప్రారంభించిన

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



హైదరాబాద్,మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సికింద్రాబాద్ లాలాగూడ్ సెంట్రల్ ఆసుపత్రిలో ధన్వంతరీ ప్రత్యేక వార్డును ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరక్టర్ శ్రీమతి నిర్మాలా రాజారామ్, హైదరాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ లోకేశ్ విష్ణోయ్, లాలాగూడ్ సెంట్రల్ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ ఐ.శివ నాగ ప్రసాద్, లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రి చీఫ్ స్టాఫ్ సర్జన్ డా.ఎన్‌విబికె సాయిలతో ప్రధాన కార్యాలయాలు, డివిజన్‌కు చెందిన సీనియర్ అధికారులు, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ధన్వంతరి ప్రత్యేక వార్డులో దక్షిణ మధ్య రైల్వేకి చెందిన సూపరవైజరీ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు సేవలందిస్తారు. ఇక్కడ ప్రత్యేక విడివిడి వార్డులు, రోగుల వెంట ఉండే అటెండర్‌కు కాట్ వసతి, సెంట్రెలైజ్డ్ ఆక్సిజన్ సరఫరా, ఇతర సౌకర్యాలు, ఎలక్ట్రిక్ మంచాలు, ఎయిర్ కండీషన్లు, అటాచ్డ్ మరుగుదొడ్లు, లిఫ్ట్ సౌకర్యం, రాంప్ సౌకర్యాలతో పాటు 24 గంటలు వైద్య సదుపాయాలు, నర్సింగ్ పర్యవేక్షణ ఏర్పాటు చేయబడ్డాయి.

పర్యావరణ సంరక్షణ, అభివృద్ధిలో భాగంగా జనరల్ మేనేజర్ ఆసుపత్రి పరిసరాలలో ఇతర అధికారులతో, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సౌకర్యం కోసం నూతన లిఫ్ట్, రాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఆరోగ్యకరమైన జీవనశ్శైలిని అలవర్చుకోవడనికి, ప్రోత్సాహంలో భాగంగా ఈ వార్డులో విలువైన సమాచారం అందించేలా గోడలపై ప్రత్యేక చిత్రాలతో అలంకరించారు.

ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రసంగిస్తూ రోగులు మరియ వారితోపాటు వచ్చే వారికి ఆసుపత్రిలో ప్రత్యేక సౌకర్యాలు, వసతులు కల్పించిన మెడికల్ సిబ్బందిని అభినందించారు. ఈ సౌకర్యాలు చికిత్స పొందేవారికి ఎంతో మెరుగ్గా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేకంగా పవిత్రమైన నందన వనం ఏర్పాటు చేపట్టిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అస్వస్థతకు గురైన వారికి అనిల్ కుమార్ యాదవ్ పరామర్శ



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయంలో మంగళవారం ఫుడ్ పాయిజన్ బారిన పడి అస్వస్థతకు గురైన రోగులను రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పరామర్శించారు. మేల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్ళి ప్రస్తుత ఆరోగ్య వివరాలు సేకరించడంతో పాటు వారి బంధువులకు ధైర్యాన్ని చెప్పారు. అనంతరం అనిల్ యాదవ్ మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ కారణంగా లేక అతనికి ఉన్న ఆరోగ్య సమస్యతొనో ఒక్కరు మృతి చెందిన ఘటన మాకు తీవ్ర బాధను కల్గించింది. మిగిలిన వారు చిన్నచిన్న సమస్యలతో చికిత్స పొందుతూ వేగంగా కోలుకుంటున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. బాధిత రోగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేస్తు ప్రభుత్వ హాసుపత్రులలో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కృషికి తూట్లు పొడుస్తున్న ఇలాంటి కంట్రాక్టర్లపై కఠిన చర్యలు తప్పవని అనిల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు మోసిన్ ఖురేషి , ఎర్ర కృష్ణ కుమార్, మహమ్మద్ సర్దార్, అజయ్, ఆకాశ్, హరికృష్ణ , భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభకు రాష్ట్ర బీసీ ఉద్యోగులు తరలి రావాలని పిలుపునిచ్చిన గుర్రం పవన్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభను ఈ నెల 24వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు ఆర్టీసీ హైదరాబాద్ రీజినల్ గౌరవ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఈ సమావేశ నిర్వహణపై సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య ప్రధాన కార్యదర్శి నిరంజన్ మరియు కమిటీ సభ్యులు ఈ రోజు సమావేశమయ్యారు. బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, రాష్ట్ర అధ్యక్షులు ఐలయ్య, ముషీరాబాద్ శాసన సభ్యులు ఎస్.ఆర్.ఐ. ముఠాగోపాల్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ మహాసభలో ఆర్టీసీ లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ఆర్.ఎం. స్థాయి అధికారితో జరగాల్సిన జాయింట్ మీటింగ్ నిర్వహించడంలో అలక్ష్యం వహించడం, బీసీ ఆరాధ్య దైవమైన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం అమలులో పక్షపాతం లాంటి పలు సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని ఆయన వివరించారు. తమ హక్కుల సాధనకోసం జరుగుతున్న ఈ మహా సభ రాష్ట్రంలోని అన్ని బస్ డిపోలలో ఉన్న బీసీ ఉద్యోగులు స్వచ్ఛందంగా తరలి రావాలని పవన్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముఖ్య సలహాదారు ఈ.ఎస్. చారి, ప్రచార కార్యక్రమాల చైర్మన్ సంపత్ యాదవ హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాధం బాలరాజ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## గోల్డ్ లోన్ సంస్థ అగ్మెంట్ గోల్డ్ ఫర్ ఆల్ జాక్ పాట్ మేళాలో బహుమతులు గెలుచుకున్న వారాసిగూడాకు చెందిన పిక్కిలి శ్రీనివాస్, బొద్దు సునీల్ కుమార్







సీతాఫలమండీ మేజర్ న్యూస్: ప్రముఖ గోల్డ్‌లోన్ సంస్థ ఆగ్మాంట్ గోల్డ్ ఫర్ ఆల్ వారు నిర్వహించిన జాక్ పాట్ ప్రైజ్ మేళాలో వారసిగూడ బ్రాంచి కస్టమర్స్ పిక్కిలి శ్రీనివాస్ కుమార్ బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ యజమాన్యం వారికి రూ.15000/- గిఫ్టకార్డ్ మరియు 4 వెండి కాయిన్స్ (40 గ్రాములు) ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కస్టమర్స్ మాట్లాడుతూ వారికి ఈ బహుమతి రావడం చాలా ఆనందంగా ఉంది అని ఆగ్మాంట్ కి తెలిపారు. అదేవిధంగా వీరి దగ్గర తక్కువ వడ్డీ రేటుకు అధిక గ్రాము రేటుతో గోల్డ్ లోన్ తో పాటుగా వీరు ఇచ్చే సర్వీస్ కూడా చాలా మంచిగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సౌత్ హెడ్ జియో జార్జ్, రిజినల్ హెడ్ శ్యామ్ సుందర్, క్రెడిట్ హెడ్ మల్లారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ సాయి కుమార్, బ్రాంచ్ మేనేజర్ రాము మరియు బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

### ఇండియన్ అమెచ్యూర్ బాక్సింగ్ ఫెడరేషన్ నూతన నాయకత్వం ఎన్నిక -జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ రాకేష్ మిశ్రా -దక్షిణ భారతదేశ అధ్యక్షురాలిగా సాద్వి మాతా మందా రాజ్యలక్ష్మి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఇండియన్ అమెచ్యూర్ బాక్సింగ్ ఫెడరేషన్ 2025 నుండి 2029 జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ రాకేష్ మిశ్రాను ఎన్నుకోవడం జరిగింది అని, అలాగే దక్షిణ భారతదేశ అధ్యక్షురాలుగా సాద్వీమాత మంద రాజ్యలక్ష్మిలు ఎన్నికైన సందర్భంగా ఖైరతాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కారా మాజీ చైర్మన్ మంద రామచంద్రారెడ్డి, ఎల్ ఆర్ సి ఇండియా స్టేట్ కన్వీనర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.జూన్ 1న జరిగిన ఇండియన్ అమెచ్యూర్ బాక్సింగ్ ఫెడరేషన్ సాధారణ సమావేశంలో అదనపు జిల్లా జడ్జి డాక్టర్ అనుపమ్ గోయల్ నాయకత్వంలో ఈ ఎన్నిక జరిగింది అని తెలిపారు. 27 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 5 క్రీడా బోర్డుల సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో కొత్తగా ఇంటికైనా అధ్యక్షుడు రాకేష్ మిశ్రా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, క్రీడా బోర్డుల సభ్యుల సమక్షంలో హాజరైన సభ్యుల సమ్మతితో అన్ని రాష్ట్రాలకు సభ్యులను, ఛైర్మన్లను నియమించారు అని తెలియజేశారు.

### సాన్వరియా ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ ఆధ్వర్యంలో బీపీపీ యూనివర్సిటీ ఫెస్ట్



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : హైదరాబాద్లో పూర్తిగా ఉత్సాహభరితమైన బీపీపీ యూనివర్సిటీ ఫెస్ట్ ను సాన్వరియా ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ వేడుకకు 11000 మంది హాజరవ్వగా, గాయలకు బాన్షా, కార్తీక్ తమ ప్రదర్శనలను కనబరిచారు. విద్యార్థుల మద్దతుతోనే ర్యాంకు 1 హోదాను సాధించామని బీపీపీ విశ్వవిద్యాలయ ప్రతినిధులు పేర్కొన్నారు.బి.పి.పి యూనివర్సిటీ ఫెస్ట్‌లి హైదరాబాద్‌లో అద్భుతంగా జరిగింది! 11,000 మంది హాజరైన ఈ కార్యక్రమంలో, లిబాద్షా మరియు సింగర్ కార్తీక్‌లి తమ మరపురాని ప్రదర్శనలతో వేదికను వెలిగించడంతో శక్తి ఆపలేకపోయింది. %దీర్షా% యూనివర్సిటీ విజయోత్సవ వేడుక ప్రముఖులతో కేక్ కట్ చేయడంతో జరిగింది, ఇది అందరికీ నిజంగా చిరస్మరణీయమైన రాత్రిగా మారింది.బాలీవుడ్ మరియు దక్షిణ భారత శబ్దాల అద్భుతమైన కలయికను విద్యార్థులు మరియు సంగీత ప్రియులు ఇద్దరూ ఆస్వాదించారు. ఈ కచేరీ అతిపెద్ద మరియు అత్యంత చర్చనీయాంశాలలో ఒకటిగా అద్భుతంగా ఉంది %దీర్షా% విశ్వవిద్యాలయం లండన్ నిర్వహించిన కచేరీలో బాద్షా యొక్క ఉత్తేజకరమైన ప్రత్యక్ష ప్రదర్శన మరియు కార్తీక్ యొక్క మనోహరమైన గానాన్ని వీక్షించే అద్భుతమైన మరియు అద్భుతమైన అనుభవం!

# అవయవదానం...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జిన్నారం మండలం ఊట్ల గ్రామం వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన పార్థసారధి(ఇస్మాయిల్ ఖాన్‌పేట, సంగారెడ్డి) అవయావదానం చేయడం పై పలువురు హర్షం వ్యక్తం చేసారు. కళ్ళ , గుండె, కిడ్నీలు దానం చేయడం గర్వించదగ్గ విషయమని మానవత్వాన్ని కీర్తిస్తున్నారు. బుధవారం సూరారంలోని మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిట్లీ హాస్పటలో పార్థసారధి కుటుంబసభ్యులు అవయవదానం చేసారు. ఈ గొప్పనిర్ణయం పట్ల ఆస్పత్రి యాజమాన్యం కుటుంబసభ్యులను అభినందించింది.ఆర్‌జే బొలిశెట్టి స్వాతి ఈ వివరాలను అందించారు. పార్థసారథి కుటుంబసభ్యులు ఆమె తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# 'మయసభ' ప్రదర్శన...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఆరాధన కల్చరల్ అసోసియేషన్ పద్యనాటకోత్సవాలు త్యాగరాయగానసభలో మూడోరోజుకు చేరాయి. జీవీఆర్ ఫౌండేషన్ జి.వెంకటరెడ్డి, డా.ఓలేటి పార్వతీశం, వి.వెంకట్రావు, యువకళావాహిని లంక లక్ష్మీనారాయణ, నృత్యగురువు నిర్మల ప్రభాకర్‌అతిథులుగా పాల్గొని రంగస్థల కళాకారులను అభినందిం చారు. పద్యనాటకోత్సవాల్లో భాగంగా 'దుర్యోధనుని మయసభ-శయన దృశ్యం' లను ప్రదర్శించారు.ఎన్.రామారావు దర్శకత్వం వహించారు. చాగంటి సాయిలక్ష్మి (శ్రీకృష్ణుడు),ఎన్.రామారావు(దుర్యోధనుడు), భాగిశాస్త్రి(అర్జునుడు),-ఈ ఘట్టాల్లో నటించి తమ ప్రతిభ చాటారు. డా.నామా చంద్రబాబు నాయుడు (సంగీతం), పరమేశ్వర్(మేకప్)సహకారాన్ని అందించారు. కార్యక్రమాన్ని ఆరాధన వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య నిర్వహించారు. రమణాచారి(ఓయూ)వ్యాఖ్యానం అందించారు. మోహనక్రిష్ణ పాల్గొన్నారు.

### ఆకుపచ్చ తెలంగాణకై పాటుపడుదాం : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : నేను సైతం అంటూ ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా ఇంటి ఆవరణలో కానీ, ఖాళీ ప్రదేశం ఎక్కడ కనిపించినా కనీసం ఒక్క మొక్కనైనా నాటాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం వెంగళరావునగర్ 'ఎ' టైప్ పార్క్ చుట్టూ ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ కాలనీ వాసుల సహకారంతో డాక్టర్ రవిశేఖర్ రెడ్డి మొక్కలను నాటారు. పెరుగుతున్న వాతావరణ కాలుష్యానికి తగ్గుతున్న వర్షాభావ పరిస్థితులను, నీటి ఎద్దడిని మొక్కలు నాటడం ద్వారా నివారించిన వారవుతామన్నారు. మొక్కలు నాటడమే కాకుండా మొక్కలకు నీరు పోయడము, మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సూపరిండెంట్ ఆఫ్ జైల్స్ ఎమ్.రంగారావు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.రామమూర్తి, టివి రెడ్డి, సారంగరావు, వాసు, చంద్రశేఖర్, గురునాథ్‌రావు, నాగరాజు, భరత్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.